



అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకం పెట్టి తన సీట్లో కూచోబోతూ పక్క ఛైర్‌కేసి చూసింది స్వప్న. అది ఖాళీగా కనిపించడంతో "కల్పన... ఇంకా రానట్టుందే..!" అనుకొంటూ టైం చూసుకొంది.

పదిదాటి అయిదు నిమిషాలయింది. స్వప్నకి ఒకింత ఆశ్చర్యంగా అనిపించింది. పంక్చువాలిటీకి మారు పేరనదగ్గ కల్పన ఆ రోజు అయిదు నిమిషాలు ఆలస్యమైనా సీట్లోలేకపోవడం ఆమెకి నమ్మదగ్గ అంశంగా తోచలేదు. అయినా కళ్ళముందే వాస్తవ దృశ్యం కదలాడుతుండడంతో మౌనంగా ఆలోచనల్లో మునిగితేలుతూనే అన్యమనస్కంగానే ఫైళ్ళు తెరిచి పనిలో మునిగిపోయింది.

పావుగంట గడిచేసరికి ఆఫీసులో సందడి ఎక్కువయింది. దాంతోబాటే పని ఒత్తిడీ కూడా ఎక్కువయింది. వేదిక మీద లయబద్ధంగా నర్తించే పాదాల్లాగా స్వప్న చేతివేళ్ళు కంప్యూటర్ కీ బోర్డు మీద కదులుతున్నాయి. ఏ గ్రూప్ చిట్టి ఎంత కమీషన్‌తో వెళ్ళింది? ఎన్నో నెల? ఏ నెంబర్ వాళ్ళకు కేటాయించబడింది? అన్ని చకాచకా ఫీడ్ చేస్తూ మళ్ళీ సరిచూసుకొంటుంది.

స్వప్న పనిచేసేది ఒక ప్రైవేట్ చిట్‌ఫండ్ తాలూకు ఆఫీసు. అందులో పనిచేయడమంటే అదో గొప్ప పురస్కారంగా ఫీలయ్యే జాతీయ స్థాయి కంపెనీ అది. సుమారు రెండువేల కోట్ల టర్నోవర్‌తో దేశంలోని పెద్ద పెద్ద బ్యాంకులతో పోటీపడుతూ శరవేగంగా ప్రగతిపథంలోకి దూసుకుపోతున్న సదరు కంపెనీలో స్వప్న, కల్పనలు కొలీగ్స్. స్వప్నేమో పర్మనెంట్ బేసిస్‌లో పని చేస్తోంటే కల్పనమాత్రం టెంపరరీ బేసిస్‌లో పని చేస్తోంది. అందుకు కారణం ఆమె సర్టిఫికెట్లు అందుబాటులో లేకపోవడమే తప్ప ఏ విషయంలోనూ స్వప్నకంటే తక్కువ కాదు.

కల్పన మితభాషిణి. అయినా ఆమె గురించి స్వప్నకు తెల్సినంత బాగా మరెవ్వరికీ తెలియదు.

ఆమె జీవితం ఒక కష్టాల కొలిమి. ఆ కొలిమిలో అనునిత్యం కాలీ, కాలీ పుటం పెట్టిన బంగారంలా మారి ఇక ఆ జీవితం వద్దనుకొని మొగుణ్ణి వొదిలేసి పారిపోయి కొత్తజీవితాన్ని ప్రారంభించడంలో భాగంగా హైదరాబాద్ చేరుకొంది. దురదృష్టంలోనూ అదృష్టం ఏమిటంటే ఆమె అనుభవించిన ఆ రెండేళ్ళ నరకంలో పిల్లాపీచూ ఏమీ కలగలేదు.

బి.కామ్ గ్రాడ్యుయేట్. కంప్యూటర్స్‌లో డిప్లొమా! కేవలం వర్క్ పెర్‌ఫామెన్స్ ఆధారంగా ఉద్యోగం సంపాదించుకొంది. సర్టిఫికెట్లన్నీ మొగుడితోనే పోయాయి. అయినా బ్రాంచ్ మేనేజర్ కనికరించాడు. సొంత రిస్క్ తీసుకొని రెండు వేల జీతం ఇప్పించగలిగాడు. అతడందించిన దయలాంటి సహకారాన్ని సద్వినియోగం చేసుకొని ఏడాది తిరగకుండానే అద్భుతమైన అంకితభావం ప్రదర్శించి 'మరో వెయ్యిరూపాయలు అదనంగా ఇచ్చినా ఏం తప్పులేదనే' కాన్సెప్ట్ మేనేజర్‌లో తేగలిగింది. ఇవన్నీ పోగా మళ్ళీ ఓపెన్ యూనివర్సిటీ ఫీజు కట్టి పట్టుదలగా బి.ఎ. చేస్తోంది. జీవితాన్ని ఎపుడైనా, ఎక్కడైనా మళ్ళీ ప్రారంభించి గెలవగలమని చెప్పగలగడమే కాదు. ఆచరించి చూపగల ధీశాలి కల్పన! నిలువెత్తు ఆత్మవిశ్వాసానికి నిండైన ప్రతీక కల్పన! అందుకే ఆమె అంటే స్వప్నకి పంచప్రాణాలు. అంతేకాదు ఆమె దృష్టిలో కల్పన ఒక హిమాలయం.

"పర్టికులర్స్ అన్ని సిద్ధమయ్యాయా మేడమ్! మేనేజర్‌గారు తీసుకురమ్మంటున్నాడు" ఆఫీస్ బాయ్ శీను చెవిదగ్గర తలవంచి వినయంగా అడుగుతున్నాడు.

"ఆ.... అయిపోయింది. జస్ట్ ఫైవ్ మినిట్స్" కాగితాలన్నీ ఒకటిగా పేర్చి పిన్ చేస్తూ బదులిచ్చింది స్వప్న.

అవి తీసుకొని నిమిషం తర్వాత శీను వెళ్ళిపోతోంటే "శీనూ! ఇవాళ కల్పనా మేడమ్ రాలేదా?" అడిగింది.

"మేడమ్..." ఆగిపోయేడు శీను తొ్రటుపాటుగా..!

"ఏవయింది కల్పన గారికి" అనుమానంగా అడిగింది.

"అదీ...మేడమ్... కల్పనగారికి ఒంట్లో ఏదో బాగులేదనీ...హాస్పిటల్లో చేర్పించారనీ తెలిసింది" ఆమె అనుమానం నిజం చేస్తూ అన్నాడు.

"వాట్..? ఏ హాస్పిటల్లో?" ఆ విషయం తనకింతవరకు తెలియనందుకు బిత్తరపోతూ ప్రశ్నించింది స్వప్న.

"గ్లోబల్... బషీర్‌బాగ్" వెళ్ళిపోవడానికి తొందరపడ్తూ చెప్పాడు.

"మరి - ఈ విషయం స్టాఫ్ ఎవరికీ తెలియదా ఏం?"

"లేదు మీకొక్కరికే చెప్పమని కల్పనా మేడం చెప్పిందట"

"ఏమిటీ...? ఆవిడే చెప్పిందేమిటీ...?" స్వప్న మెదడులో అన్నీ ప్రశ్నలే!

"అదేమిటో మేడమ్... అంతా పెద్ద గందరగోళం... ఒకరేమో సూసైడ్ చేసుకొందనీ... ఇంకొకరేమో ఆరోగ్యం బాగాలేదని... నానా రకాలుగా అనుకుంటున్నారు. అసలు విషయమేమిటో నాకు సరిగ్గా తెలియదు" 'ఎందుకొచ్చిన గొడవలే' అన్నట్టు మొహం పెట్టి వెళ్ళిపోయాడు శీను.

స్వప్న మెదడంతా క్షణంలో గజిబిజిగా మారిపోయింది. అసలు కల్పనేమిటీ, ఆత్మహత్య చేసుకోవడమేమిటీ? సూర్యుడెక్కడయినా పడమట ఉదయిస్తాడా? రివటలా, సన్నగా కనిపించినా నిండైన ఆత్మవిశ్వాసానికి నిలువెత్తు నిర్వచనంలా అనిపించే కల్పన ఆత్మహత్యకు పాల్పడగలదా? అసలిదంతా కలా...? నిజమా...?

"ఛ" గట్టిగా తల విదిలించుకొని చుట్టూ చూసింది. ఆమె అయో మయంతో తమకేమీ పట్టింపులేనట్టు స్టాఫంతా నిశ్శబ్దంగా తమ పని తాము చేసుకుంటున్నారు.

"ఛ... మనుషులెంత స్వార్థపరులు" గాఢంగా నిట్టూర్చి కుర్చీలోంచి లేచింది స్వప్న. అయిదు నిమిషాల్లో లీవ్ పర్మిషన్ తీసుకొని బయటపడింది. ఆటోలో కూర్చున్నాక కూడా ఆమెను ఆలోచనలు వదిలిపెట్టలేదు.


"కల్పన చచ్చిపోయి ఉంటుందా? అసలు

## నిరంతర సాధన అవసరం

ఈ ప్రపంచంలోని వస్తువుల సముదాయము... విషయ సుఖాలు... ఆనందం కల్గించే వ్యక్తులూ అన్నీ కేవలం అస్థిరాలు అని తెలుసుకుని తామరాకు మీద నీటి బొట్టులా అంటీ అంటనట్లుండటం వైరాగ్యం. అది సాధనవల్ల లభ్యం. ఇంద్రియాలను జయించి బ్రహ్మం మీద దృష్టి, ఏకాగ్రత పెట్ట గలిగి ఉండటం ఒక రకం. ఇంద్రియాలను జయించటం తేలికయిన పనికాదు. కానీ అసాధ్యం కూడా కాదు. ప్రయత్నిస్తే సాధన చేస్తే సాధించగల ప్రక్రియ. దానికనుగుణంగా మనస్సుకు శిక్షణ నివ్వటమే స్వయం శిక్షణ. దాని వలన నిశ్చలత్వం ఏర్పడుతుంది. తద్వారా సాధకుడు సుశిక్షితుడయిన సైనికుడవుతాడు. **- రాధా మనోహరన్**

## అనుకున్నంతా అయింది

'సినిమాఫీల్డ్' నువ్వు వద్దు చెల్లెలా' అని అన్నా లబోదిబోమంటున్నా, కాదు కూడదని తెరకెక్కిన బొమ్మ సోహా అలీఖాన్ 'అంతరమహల్' సినిమాలో రెచ్చిపోయి నటించిందట! జాకీష్రాఫ్, అభిషేక్ బచ్చన్‌ల సరసన నటిస్తున్న ఈ అమ్మడు బెడ్రూమ్ సన్నివేశాల్లో హాటుహాటుగా కనిపించబోతోంది. జమీందారీ భర్త(జాకీష్రాఫ్)తో పడకసుఖం లేని యజమానురాలు పనివాడి(అభిషేక్‌బచ్చన్)తో ఆ సుఖాన్ని పొందే కథతో రూపొందుతున్న ఈ సినిమా ఆద్యంతం ఆకట్టుకుంటుందని నిర్మాత నమ్మకం. నిర్మాత నమ్మకమేమో గానీ ఈ సంగతి సైఫ్‌కి తెలిస్తే ఇంట్లో హోరాహోరాయిూనేమో!



## వరకట్నం తీసుకున్న మాజీ ప్రధాని



నెహ్రూ తర్వాత ఇండియాకు ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి. 1904 లో గాంధీ పుట్టిన రోజైన అక్టోబర్ 2 వ తేదీన జన్మించారన్నది మహత్తరమైన విషయం.

భారత ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి వరకట్నం తీసుకున్నారన్న విషయం ఎవ్వరూ నమ్మలేరు. కాని నిజం. ఆ వాస్తవ సంఘటన ఏమంటే శాస్త్రిగారికి వరకట్నం తీసుకోవడం ఏమాత్రం యిష్టం లేదు. ఆయన ఆదర్శవాది. కానీ పిల్ల యింటివారు ఏదైనా వరకట్నం తీసుకోవాలని బలవంతం చేశారు. చివరకు లాల్‌బహదూర్ శాస్త్రి వారు యిచ్చిన వరకట్నం ప్రేమతో పుచ్చు కున్నారు.

ఆయన వరకట్నంగా తీసుకున్నది ఏమి టంటే ఒక చేతి రాట్నం, ఖద్దరు గుడ్డ మాత్రమే. ఈ రెండింటినీ వరకట్నం కింద తీసుకున్నారు.

**- సేకరణ : పిళ్ళారిసెట్టి**

చచ్చిపోయేంత పిరికిదా ఆమె? ఎన్నిసార్లు తనకి ధైర్యం చెప్పింది! తనకి సంబంధించి ఎన్ని జీవన్మరణ సమస్యలు చిటికెలో పరిష్కరించింది! ఆమె మాటల్లో ఎంతటి నిబద్ధత, నడవడిలో ఎంతటి నిజాయితీ? ఆమె పక్కనుంటే చాలు కొండంత అండ అనిపించే ప్రత్యేకమైన వ్యక్తిత్వం! ఇవన్నీ కలబోస్తే ఒక కల్పన! ఔను... కల్పన... ఇక మీదట కేవలం కల్పనేనా?" మనసు మూగగా రోదించింది.

తనకి ఇంట్లో అత్త, ఆడపడుచంటే అస్సలు పడిచావదు. అందుకని వాళ్ళ నొదిలి వేరుగా కాపురం పెడదామని శ్రీవారితో అంటే అందుకాయన ససేమిరా ఒప్పుకోలేదు. ఆ గొడవ చిలికి చిలికీ గాలివానగా మారి చివరకు




తాను ఆత్మహత్య వరకు వెళ్ళింది. ఆ విషయమే అదృష్టం కొద్దీ ఒకరోజు ముందుగా చెబితే 'స్వప్నా! ఇట్లా అంటున్నానని మరోలా అనుకోకు! చెప్పేది మనసు పెట్టి విని శ్రద్ధగా ఆలోచించు. నిజానికి నీదో సమస్యా? ఈ ప్రపంచంలో ప్రతి మనిషికి తనకున్న సమస్యే అత్యంత క్లిష్టమైందనీ, మిగిలిన వారి సమస్యలు అన్నీ ఒట్టి దూదిపింజలనీ అనిపిస్తుంటుంది. విచిత్రమేమిటంటే ఎదుటి వారు కూడా మన సమస్యల గురించి అచ్చంగా అట్లాగే ఆలోచిస్తారు. దరిమిలా తేలేదేమిటంటే ఒకరి జీవన్మరణ సమస్య మరొకరిది పెద్ద జోక్‌లాగా తోస్తుంటుంది. ఒక ఉదాహరణగా ఆలోచించి చూడు. అచ్చంగా ఇదే సమస్య నీ పక్కవారికి లేదా నాకే ఉంటే నువ్వేమి సలహా ఇస్తావో. ఎట్లా రియాక్ట్ అవుతావో మననం చేసుకో..." కౌన్సిలింగ్ చేస్తున్నట్టు అంది.

తాను మౌనం వహించింది. ఎందుకంటే ఆమె చెప్పేదాంట్లో అభ్యంతరపెట్టదగ్గ అంశం గానీ, ఖండించదగింది గానీ ఏమీ ఉన్నట్టు అనిపించలేదు.

"నే చెబుతా చూడు! ఆడపడుచు మరో ఏడాది రెండేళ్ళలో పెళ్ళి చేసుకొని అత్తారింటికి వెళ్ళిపోతుంది. ఈలోగా నీ కడుపు పండి ఒకరో, ఇద్దరో పిల్లలు కలిగితే మీ అత్తమ్మా వాళ్ళ ధ్యాసలో పడి మారిపోతుంది. ఒకవేళ మొత్తంగా మారకున్నా కనీసం ఇపుడున్నంత కరుకుగా ఉండలేదు. అదీ ఇదీ కాకపోతే అధమపక్షం ఆమెకు వయసు మీదపడయినా కొంచెం శాంతిస్తుంది. కాబట్టి నువు కొంచెం ఓపికపట్టి ఉద్యోగానికి మల్లే ఇదీ ఒక ప్రొబేషన్ పీరియడ్ అనుకొని నెట్టుకురా...! అదీ ఎంతో కాలం క్కాదు... ఇంకో ఏడాదీ, రెండేళ్ళు అంతే! అప్పటికీ పరిస్థితుల్లో ఎటువంటి మార్పు రాకపోతే నేనే స్వయంగా మీ ఆయనకు నీ అవస్థ వివరించి వేరుగా ఉండమని సజెస్ట్ చేస్తాను... సరేనా...?" నెమ్మదిగా నచ్చజెప్పింది.

తనకి ఆమె చెప్పేది అక్షరమక్షరం నిజమేననిపించింది. అంతేకాదు ఆర్నెల్లు కూడా తిరగకుండానే తాను నెలతప్పానని తెల్సి ఆడపడుచూ, అత్తగారు ఎంతో అపురూపంగా చూసుకొంటున్నారు. ప్రస్తుతం ఇంట్లో వాతావరణమంతా తలకిందులుగా మారి

తానెంత అంటే అంతగా తయారయింది.

"హాస్పిటల్ వచ్చేసిందమ్మా" ఆటోవాడి కేకతో ఈ లోకంలోకి వచ్చిన స్వప్న వాడికి డబ్బులిచ్చేసి ఆసుపత్రిలోకి పరుగులు పెట్టింది.

కల్పన తండ్రి కాబోలు కారిడార్‌లోనే ఎదురయ్యాడు. అతడికళ్ళలో ఉబుకుతున్న అశ్రువులు చూసి స్వప్న గుండెలు దడదడ లాడాయి..

"వెళ్ళిపోయిందమ్మా! నా ఇంటి వెలుగు ఆరిపోయింది" వెక్కి వెక్కి ఏడుస్తున్నాడు.

"ఎట్లా...?" గదిలోకి తొంగిచూసి అడి గింది. కల్పన బెడ్‌పై నిశ్చలంగా, నిశ్చింతగా దీర్ఘనిద్రలో మునిగిపోయింది.

"ఆత్మహత్య చేసుకొందమ్మా" అతడు వెక్కిళ్ళ మధ్య చెప్పలేక చెప్పలేక చెప్పాడు.

"నాకోసం ఒకే ఒక్కరు వస్తారు స్వప్న అని... అంటూ పదే పదే చెప్పింది. మీరేనా తల్లీ ఆ స్వప్న..." కల్పన తల్లి కాబోలు ఆరా తీసింది.

"ఊ..." అన్యమనస్కంగానే బదులిచ్చింది.

"ఆత్మహత్య చేసుకొనేంత కష్టం ఏమొ చ్చిందనీ" సంశయం లోలోన తొలిచేస్తుంటే అడగకుండా ఉండలేకపోయింది స్వప్న.

"కష్టంకాక దాని జీవితంలో ఏం మిగిలిందమ్మా" పెద్దావిడ మళ్ళీ అంది.

"అంటే...?"

"అంటే ఏముందమ్మా... మాకు పెద్దగా కట్నాలు ఇచ్చే స్థోమత లేదు. ఏదో ఓ సం బంధం చూసి ఉన్నంతలో అన్నీ ఇచ్చి పెళ్ళి జరిపించాం. వాడొట్టి తిరుగుబోతనీ, పైగా ఎయిడ్స్ రోగని తర్వాత తెలిసొచ్చింది. అది పోనూ తాను ఓ అబ్బాయిని ప్రేమించిందని. అతడుత్తముడు. ఉద్యోగస్తుడయి నయాపైసా కట్నం లేకుండా చేసుకుంటానని ముందు కొచ్చినా మా కులం వాడు కాదని మేమొప్పు కోమని నోరు మెదపకుండా తన మనసు చంపుకుని మా ఇష్టానికే తలవొగ్గింది. మేం కట్టబెట్టిన సన్నాసి రెండేళ్ళు నిండకుండానే పోయాడు. పోతూ పోతూ దీనికి వాడి దిక్కుమాలిన ఆ రోగం అంటించి మరీ పోయాడు. తన మనసుకు నచ్చినవాడు దొరక లేదు. దొరికినవాడు నచ్చలేదు. పైపెచ్చు జీవి తాన్ని కాలరాసిపోయాడు. దాంతో కుమిలి కుమిలి ఏడ్చేది లోలోన! తన ప్రమేయం నయా పైస వంతు లేకున్నా ఇన్నేసి కష్టాలు వరుసగా అనుభవించవలసి రావడం కన్నా పెద్ద కష్టం ఏముంటుందమ్మా" బోరుమందావిడ.

"ఈ విషయాలేమీ నాకు ఎప్పుడూ చెప్ప లేదు కదమ్మా!"

"చెప్పదు తల్లీ! దాని నైజమే అటువంటిది! తాను నిలువునా మునిగిపోతున్నా ఎవరికీ చెప్పుకోదు. ముఖంపై చిరునవ్వు చెరగనీదు. పైగా ఉన్నంతలో పక్కవారిని రక్షించాలని నిత్యం తపించిపోతుంటుంది. అంతేనా, ఇంకా చుట్టూ ఉన్నవారికి సలహాలిస్తూ ధైర్యం చెబుతుంటుంది"

స్వప్న స్తంభీభూతురాలయింది. ఆమె వింటున్నది అక్షరమక్షరం నిజమే. తాను కాలిపోతూ కూడా ఇతరులకి వెలుగునివ్వడం ఎంత ఉదాత్తమైన విషయం.

"కల్పన ఓదార్పు, మార్గదర్శకత్వం లేకపోతే తానెప్పుడో చచ్చి ఊరుకునేది" మనసులో అనుకుంది స్వప్న.


స్నేహితురాలి 'మహాప్రస్థానం' ముగిసే దాకా అక్కడినుండి కదల్లేదు. మంటల్లో శవం తగలబడిపోతుంటే స్వప్న కంటి నుండి 'టప్' మని అశ్రువొకటి రాలిపడింది. విశుద్ధమైన విస్పష్టమైన శ్రద్ధాంజలి!!

కడుపులో ఏదో కదిలినట్టయింది. పొద్దుటి నుండి భోజనంలేక పేగులు మాడిపోతున్నాయి కాబోలు! కాదు... కాదూ...! కడుపులో ఇంకా పూర్తిగా రూపుదిద్దుకోని ఆదశిశువు ఉనికి తాలూకు కదలిక అది.

వారం క్రింద తెల్సింది పుట్టబోయేది ఖచ్చితంగా ఆడపిల్లేనని!

"కల్పనా మేడమ్! నువ్వెక్కడికి పోలేదూ. నా పేగుబంధం తగిలించుకొని మళ్ళీ నాకే బిడ్డగా పుట్టబోతున్నావ్, నీ పేరు ఇక్కడే నిర్ణయిస్తాను 'కల్పన' అని! అంతేకాదు, నువ్వు ప్రసాదించిన ఈ జీవితమంతా బతికినన్నాళ్ళు నీకే సేవ చేసుకొని తరిస్తాను. కల్పనా... మైడియర్... థాంక్స్, థాంక్యూ సోమచ్...!" అప్యాయంగా పొట్ట నిమురుకొని అక్కడి నుండి కదిలింది స్వప్న.

❋ ❋ ❋ ❋



## జాషువా 109వ జయంతి

నవయుగ కవి చక్రవర్తి జాషువా 109వ జయంతిని తెలుగు బహుజన మహాసభ (చెన్నై) వారు ఇటీవల శ్రీ పొట్టి శ్రీరాములు స్మారకమందిరం మైలాపూర్‌లో నిర్వహించారు. ఈ సభకు శ్రీ కాకాని వీరయ్య అధ్యక్షత వహించగా, సీనియర్ జర్నలిస్ట్ శ్రీ బి.ఎస్.ఆర్. కృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేశారు. సంస్థ ప్రధాన కార్యదర్శి శ్రీ పి.సి. పాపయ్య స్వాగతం పలకగా సర్వశ్రీ డా. వల్లూరి రామారావు (అతిథి), డా॥ కాసల నాగభూషణం, కె.ఎస్.ఆర్. మూర్తి తదితరులు ప్రసంగించారు. చివరగా శ్రీ సి.మాధవరావు వందన సమర్పణ చేసారు.